


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :151 | సోమవారం సెప్టెంబర్ 21,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

## కాలుష్య కారకులే నిందలేయడమా?

### కర్బన ఉద్గారాల్లో అభివృద్ధి చెందిన దేశాలదే అధిక వాటా : మోదీ



దిల్లీ: భారత్‌తో పోల్చి చూసినప్పుడు.. అభివృద్ధి చెందిన దేశాలు వెలువరించే తలసరి కర్బన ఉద్గారాలు 6 రెట్లు ఎక్కువని, ప్రపంచ వేదికలపైనా దీనిని గట్టిగా చెబుతున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయినప్పటికీ వాతావరణ మార్పులకు వర్ధమాన దేశాలదే బాధ్యతన్నట్లు నిందిస్తుండటం అసమంజసమని అభిప్రాయపడ్డారు. పర్యావరణం, వాతావరణ మార్పులపై రెండ్రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సును శనివారం దిల్లీలో ఆయన ప్రారంభించారు. 2లో

- అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఉద్గారాలు 6 రెట్లు ఎక్కువ
- భారత్ తలసరి ఉద్గారాల్లో స్వల్ప వాటా
- వర్ధమాన దేశాలను నిందించడం అసమంజసం: మోదీ
- పారిస్ ఒప్పంద లక్ష్యాలను గడువుకు ముందే భారత్

## విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు 'సర్' నోటీసులు



- జైశంకర్, భార్యకు ఈసీ 'సర్' నోటీసులు
- 2002 'సర్' వివరాలతో మ్యాపింగ్ కాకపోవడంతో నోటీసులు
- జైశంకర్ దంపతులకు న్యూదిల్లీలో ఓటు హక్కు
- జాన్ బ్రిట్టాస్ భార్య, కుమారుడికి'సర్' నోటీసులు
- గత రికార్డులతో పేరు సరిపోలక షెబాకు నోటీసు

2లో

## తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ వాయుసేన చీఫ్‌లు..!



భారత్ కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ప్రయాణించారు. ఆయనతో పాటు భారత వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కూడా తేజస్‌లో ప్రయాణించారు. ఆదివారం ఉదయం భారత్-జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు వీర్ గార్డియన్-2026లో భాగంగా జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి వీటిని నిర్వహించారు.

## హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప



2లో

## దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

### దళితులకు, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది ..


- దళితుల భూములకు సంపూర్ణ రక్షణ..
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- విషప్రచారాన్ని నమ్మొద్దు
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల క్రితం దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీస్సులతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.



## మద్యం కుంభకోణంపై జగన్ మాట్లాడరేం?: మంత్రి పార్థసారథి



2లో

## ఎల్‌నినోని సవాల్‌గా తీసుకుందాం:



అమరావతి: ఎల్‌నినో ప్రభావంతో రైతులకు నష్టం రాకుండా, ధరలు అదుపుతప్పకుండా ప్రభుత్వం ముందస్తు కార్యాచరణకు సిద్ధమైంది. ఎల్‌నినోను విపత్తుగా కాకుండా సవాల్‌గా ఎదుర్కొనేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. రైతులను కాపాడటంతో పాటు నిత్యావసరాల ధరలు అదుపుతప్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పేజి 2లో ▶

## మీ ఆస్తులు..

### మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు




2లో

## ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల



2లో


## కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత



- కొడంగల్ నుంచి తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత
- తాను యువజనుల యుద్ధ నినాదం అని వ్యాఖ్య
- అంబేడ్కర్, పూలే ఆత్మగౌరవ నినాదం అని పేర్కొన్నారు
- మహిళలు స్వతంత్రంగా రాజకీయాల్లో నిలబడగలరని నిరూపించేందుకు వచ్చానన్నారు
- తెలంగాణలో మాతృస్వామ్య వ్యవస్థ రావాలని వ్యాఖ్య

2లో

## విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి: మంత్రి లోకేశ్



2లో

## ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు





- ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి భక్తుల పోటెత్తారు
- సెలవు కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- ఉదయం నుంచే అధిక రద్దీ

హైదరాబాద్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో ఖైరతాబాద్ సహా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 21,2026

# సంపాదకీయం

## మతం మార్చి.. ఓటు బ్యాంకుగా తీర్చిదిద్ది!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చోటు చేసుకుంటున్న పరిణామాలను భారతీయ జనతా పార్టీ పెద్దలు ఇప్పటివరకు సీరియస్‌గా తీసుకోలేదు. క్రైస్తవంలోకి మారినవారు ఆయా రాష్ట్రాలలో ఓటు బ్యాంకుగా మారుతుండటంతో కేంద్ర పెద్దలు ఈ అంశంపై దృష్టి సారించారు. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమిళనాడులో చర్చిలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు సాగుతున్నాయని, అధికారుల పోస్టింగులు కూడా చర్చిలలోనే నిర్ణయిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దక్షిణాదికి చెందిన ఒక కీలక నేత వద్ద వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీకి తిరుగులేకపోయినప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ బలపడకపోవడానికి మత మార్పిడులు ప్రధాన కారణమని ఢిల్లీ పెద్దలుఅభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మత మార్పిడి అనేది ఒక ఉద్యమంలా సాగుతోంది. ఉమ్మడి ఏపీలో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైలెంట్‌గా మొదలైన మత మార్పిడి జగన్ రెడ్డి రాజకీయ అరంగేట్రం తర్వాత ఉద్యమంలా ఊపందుకుంది. రాజకీయాల్లో జగన్ రెడ్డి అరంగేట్రం చేసిన తర్వాతే క్రైస్తవులు బలమైన ఓటు బ్యాంకుగా మారిపోయారు.

తనను తాను క్రైస్తవుడిగా చెప్పుకొనే జగన్ రెడ్డి నిజానికి క్రైస్తవం స్వీకరించవలసిందిగా ఏ ఒక్కరినీ ప్రత్యక్షంగా కోరిన దాఖలాలు లేవు. అయితే ఆయన ఇటీవలి కాలంలో తన సంపాదనలో పది శాతాన్ని చర్చిల అభివృద్ధి పేరిట కేటాయిస్తున్నారని చెబుతున్నారు. అక్రమ సంపాదన, సక్రమ సంపాదన అన్న తేడా లేకుండా మొత్తం సంపాదనలో పది శాతం చర్చిలకు పంచడం మొదలుపెట్టారని నిన్నటి వరకు ఆయనతో సన్నిహితంగా మెలిగిన వాళ్లు చెబుతున్నారు.

ఈ పది శాతం నిధుల కేటాయింపు నిజమే అయితే ఆ నిధులతో మత మార్పిడులను ప్రోత్సహిస్తారని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైసీపీలోని అగ్రవర్ణాలకు చెందిన వారు కూడా ఇటీవలి కాలంలో క్రైస్తవం వైపు ఆకర్షితులవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వైసీపీలోని ముఖ్య నాయకులు క్రైస్తవం వైపు ఆకర్షితులు కావడానికి కారణం లేకపోలేదు. జగన్ రెడ్డి ప్రత్యేకంగా కోరకపోయినా మెడలో శిలువ వేసుకొని ఆయనకు కనబడితే సంతోషిస్తారన్న ఉద్దేశంతో ఈ తరహా నేతలు క్రైస్తవులుగా మారిపోతున్నారట! మెడలో శిలువ వేసుకొని జగన్ దృష్టిలో పడితే ఎన్నికల్లో పార్టీ టికెట్ పొందడం, పదవులు దక్కించుకోవడం సులువవుతుందన్న అభిప్రాయంతో ఈ తరహా నాయకులు క్రైస్తవం స్వీకరిస్తున్నారని చెబుతున్నారు.

విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలు ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచు కోటలుగా ఉండేవి. అయితే గత కొంత కాలంగా అక్కడ పరిస్థితులు మారిపోయాయి. ఏజెన్సీ ప్రాంతంలో మత మార్పిడులు భారీ స్థాయిలో జరిగాయి. గిరిజనులు పూజించే వన దేవతల స్థానంలో చర్చిలు వెలిశాయి. దాంతో ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో వైసీపీ బలంగా మారింది.

మత మార్పిడి అనేది ఏపీలో మాత్రమే కాదు.. తెలంగాణలో కూడా విస్తృతంగా జరుగుతోంది. గ్రామ దేవతలను ఆరాధించే తెలంగాణ ప్రజలు ఇప్పుడు చర్చిల బాట పడుతున్నారు. ఒకప్పుడు మెదక్, నిజామాబాద్, వరంగల్ వంటి కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చర్చిలు ఉండేవి. ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా చర్చిలు కనిపిస్తున్నాయి. ఏపీలో వలె తెలంగాణలో కూడా క్రైస్తవులసంఖ్య పెరిగి ఓటు బ్యాంకుగా ఏర్పడితే జగన్ తన పార్టీని తెలంగాణలోనూవిస్తరించే అవకాశం లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వలె తమిళనాడులో కూడా వేల సంఖ్యలో చర్చిలు ఉన్నాయి. జోసెఫ్ విజయ్ రాజకీయాల్లోకి వచ్చే వరకు క్రైస్తవులు డీఎంకేకు మద్దతుగానే ఉండేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన వెంటనే దక్షిణాదిన క్రైస్తవ రాజ్యం ఏర్పాటుకు మార్గం సుగమం అయిందన్న ప్రచారం ఊపందుకుంది.

ఇక జోసెఫ్ విజయ్–జగన్ రెడ్డి మధ్య బంధం కూడా బలపడే అవకాశం ఉంది. జోసెఫ్ విజయ్ వద్ద ప్రస్తుతం కీలకంగా ఉన్న విష్ణు రెడ్డి, సుజయ్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్‌కు సన్నిహితులు కావడం గమనార్హం. రాజకీయాలలో అవసరాల ముందు సిద్ధాంతాలు నిలబడవు. నిన్నటి వరకు డీఎంకేకు బీజేపీ బద్ధ శత్రువు. ఇప్పుడు ఉమ్మడి ప్రత్యర్థి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌ను అడ్డుకోవడం కోసం ఈ రెండు పార్టీలూ చేతులు కలపబోతున్నాయి.

దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణలో మత మార్పిడులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కించిత్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారా? తనను కలుస్తున్న దక్షిణాది నాయకుల వద్ద ప్రధానమంత్రి ఈ విషయం ప్రస్తావించారా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాప కింద నీరులా క్రైస్తవంలోకి మత మార్పిడులు కొంత కాలంగా జరుగుతున్న విషయం విదితమే. జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమిళనాడు కూడా ఈ జాబితాలో చేరిందన్నది ప్రధానమంత్రి కార్యాలయానికి చేరిన తాజా సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చోటుచేసుకుంటున్న పరిణామాలను భారతీయ జనతా పార్టీ పెద్దలు ఇప్పటివరకు సీరియస్‌గా తీసుకోలేదు. ఇప్పుడు ఈ జాబితాలో తమిళనాడు కూడా చేరడం, క్రైస్తవంలోకి మారినవారు ఆయా రాష్ట్రాలలో ఓటు బ్యాంకుగా మారుతుండటంతో కేంద్ర పెద్దలు ఈ అంశంపై దృష్టి సారించారు. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమిళనాడులో చర్చిలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు సాగుతున్నాయని, అధికారుల పోస్టింగులు కూడా చర్చిలలోనే నిర్ణయిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దక్షిణాదికి చెందిన ఒక కీలక నేత వద్ద వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దక్షిణాది పరిణామాలతో వాటికన్ సిటీకి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్టుగా తన దృష్టికి వచ్చిందని ప్రధాని ఈ సందర్భంగా అన్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రులుగా ఉన్నవాళ్లు, గతంలో పనిచేసినవాళ్లు ఈ మత మార్పిడులను ప్రోత్సహిస్తున్నట్టు ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయని పక్షంలో దక్షిణాదిని క్రైస్తవ రాజ్యంగా మార్చివేస్తారని బీజేపీ పెద్దలు భావిస్తున్నారట! ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీకి తిరుగులేకపోయినప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ బలపడకపోవడానికి మత మార్పిడులు ప్రధాన కారణమని ఢిల్లీ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈశాన్య రాష్ట్రాలలో క్రైస్తవుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ అక్కడ అధికారంలోకి రాగలిగాం కనుక దక్షిణాదిన జరుగుతున్న మత మార్పిడులు పార్టీ ఎదుగుదలకు అడ్డుకాబోవని ఇప్పటివరకు భావించారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత బీజేపీ పెద్దలు తమ అభిప్రాయం మార్చుకున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో క్రైస్తవంలోకి మత మార్పిడులు ఒక పథకం ప్రకారమే జరుగుతున్నాయని, ఇలా క్రైస్తవ మతం స్వీకరించిన వారంతా ఆయా రాష్ట్రాలకు చెందిన పార్టీలకు ఓటు బ్యాంకుగా మారుతున్నారని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు.

ఎడిటర్ చైతన్య

## కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత

మొదటి పేజీ తరువాయి

కొడంగల్: "కాంగ్రెస్ విడిచిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు.. కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు.. భాజపా బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న తెలంగాణ బహుజనుల బాణాన్ని నేను. తెలంగాణ యువజనుల యుద్ధ నినాదాన్ని.. అంబేద్కర్ వాదాన్ని.. మహాత్మ జ్యోతిబా పులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను. మీరు ధైర్యమిస్తే.. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడుతుందని నిరూపించదానికే ఇక్కడికి వచ్చా" అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఏర్పాటు చేసిన పాంచజన్య సంకల్ప సభలో కవిత మాట్లాడారు. "దేశంలో పరిస్థితి ఎలా ఉందంటే.. మహిళలు మహారాణులు అంటారు. కానీ, వంటింట్లో గిన్నెల మీద మగవాళ్ల పేర్లే ఉంటాయి. 29 రాష్ట్రాలున్న ఈ దేశంలో ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉంది. చరిత్ర తిరగరాద్దామా? తెలంగాణలో మాతృస్వామ్య వ్యవస్థ తెచ్చుకుందామా? ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్థాన్‌తో సమానంగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. ప్రజలకు ఏం సమాధానం చెబుతారు" అని కవిత ప్రశ్నించారు. అంతకు ముందు కార్యకర్తలతో భారీ ర్యాలీగా కొడంగల్ సభా స్థలికి చేరుకున్నారు.

## విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చని చెప్పారు. కాకినాడ జిల్లా ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టమని, గతంలో బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు సీఎం వచ్చారని గుర్తు చేశారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డిస్తే.. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు.. పెంచాలని చెప్పారని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఓర్పు, సహనం, నైతిక విలువలు చాలా అవసరమన్న లోకేశ్.. దేశం కోసం ఆలోచించాలని, త్యాగాలకు కూడా వెనకాడకూడదని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప

మొదటి పేజీ తరువాయి

తిరుమల: సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఆదివారం ఉదయం శ్రీమలయప్పస్వామివారు కోదండరాముని అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ హనుమంత వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ 'గోవిందా… గోవిందా…' అంటూ స్వామివారిని దర్శించుకున్నారు.

## మద్యం కుంభకోణంపై జగన్ మాట్లాడరేం?: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపా.. ఆ తర్వాత ఎలాంటి పాలసీ తెచ్చిందో అందరికీ తెలుసని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైకాపా నేతలు వ్యవస్థలన్నింటినీ తమకు అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడారు.

"గత ప్రభుత్వం తెచ్చిన మద్యం బ్రాండ్‌ల కారణంగా 30వేల మంది మహిళల తాళిబొట్లు తెగిపోయాయి. మద్యం కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ జగన్‌మోహన్‌రెడ్డే. దానిపై ఆయన ఎందుకు మాట్లాడటం లేదు?వైకాపా, జగన్ దృష్టిలో డీఎస్సీ అంటే డ్రగ్స్, శాండ్, చీప్ లిక్కర్. మెగా డీఎస్సీ ద్వారా 16,500 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తే అసత్య ప్రచారం చేస్తున్నారు. ఎలాంటి అక్రమాలు జరగకపోయినా వైకాపా, సాక్షి మీడియా దుష్ప్రచారం కొనసాగిస్తున్నాయి. డీఎస్సీపై వైకాపా ఆరోపణలు చేస్తే అధికారులు వివరణ ఇచ్చారు" అని పార్థసారథి అన్నారు.

## ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల

హైదరాబాద్: నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎక్కువని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని అజీజ్‌నగర్‌లో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. అనంతరం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ భూముల పరిశీలనకు వచ్చాం. కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయి?హరీశ్‌రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్‌హౌస్ ఇప్పుడు ఎలా వచ్చింది?కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదు?ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారు" అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.

## కాలుష్య కారకులే నిందలేయడమా?

మొదటి పేజీ తరువాయి

"ప్రపంచంలో తలసరి కర్బన ఉద్గారాల్లో భారత్ వాటా చాలా స్వల్పమనేది చారిత్రక సత్యం. పారిస్ ఒప్పందం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువుకంటే ముందే చేరుకున్న జీ 20 దేశం భారత్ మాత్రమే" అని మోదీ వివరించారు.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అనేవి కలిసి సామరస్యంగా ఎలా ముందుకు వెళ్లగలవనేదే ఇప్పుడు దేశంలో న్యాయస్థానాల ముందున్న ప్రశ్న అని చెప్పారు. పర్యావరణ న్యాయాన్ని కాపాడేందుకు సుప్రీంకోర్టు మర్రిచెట్టులా నిలుస్తోందన్నారు.

### స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు ఉద్యోగావకాశాలు: మోదీ

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, నైపుణ్య కార్యక్రమాలు, రూ.లక్ష కోట్ల ఉపాధి ప్రోత్సాహక పథకాలవల్ల 2 కోట్ల మంది యువతీయువకులు సంఘటిత కార్మికశక్తిగా మారనున్నారని వివరించారు. శనివారం దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో 51వేలకుపైగా నియామక పత్రాలను పంపిణీ చేశారు. వారిని ఉద్దేశించి మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు.

## విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు 'సర్' నోటీసులు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పలువురు ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులిస్తోంది. ఇప్పటికే దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులివ్వడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తోపాటు (రా ఝీఱంష్ట్రఱఅఝీతీ) ఆయన భార్య క్యోకో జైశంకర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద ఈ నోటీసులు జారీ అయ్యాయి. వారి ప్రస్తుత వివరాలను ఎస్ఐఆర్–2002 వివరాలతో మ్యాపింగ్ చేయకపోవడంతోనే నోటీసులు జారీ చేసినట్లు ఈసీ వెల్లడించింది. జైశంకర్, ఆయన భార్యకు న్యూదిల్లీ అసెంబ్లీ పరిధిలోని సుందర్‌బాగ్‌లో ఓటు హక్కు ఉంది.

85 ఏళ్ల వయసులో ఎంఏ.. పీహెచ్‌డీకీ రెడీ!

మరోవైపు సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ భార్య షెబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్‌కు కూడా 'సర్' నోటీసులు అందాయి. గత రికార్డులతో షెబా పేరు సరిపోలకపోవడంతో ఆమెకు, ఆనంద్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య సునీతా ద్వివేదికి కూడా 'అన్‌మ్యాప్డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద నోటీసులిచ్చినట్లు తెలుస్తోంది.

## తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ వాయుసేన చీఫ్‌లు..!

మొదటి పేజీ తరువాయి

తొలుత వాయుసేన స్థావరానికి వచ్చిన వీరు తమకు కేటాయించిన తేజస్ విమానాల వద్దకు చేరుకొన్నారు. భారత పైలట్‌తో కలిసి జపాన్ వాయుసేన అధిపతి విమానం నడపగా.. ఐఏఎఫ్ చీఫ్ స్వయంగా మరో తేజస్ విమానాన్ని నడిపారు. ఈ విన్యాసాల్లో భారత్–జపాన్ యుద్ధ వ్యూహాలను కూడా పంచుకొన్నాయి.

ఈ విన్యాసాల్లో భారత్ సుఖోయ్–30 ఎంకేఐ, రఫేల్ ఫైటర్‌జెట్, ఎల్‌సీఏ తేజస్ విమానాలు భారత్ నుంచి పాల్గొనగా.. జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్–2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.

## ఎల్‌నినోని సవాల్‌గా తీసుకుందాం:

మొదటి పేజీ తరువాయి

బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలను నియంత్రించాలని సూచించారు.రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే సిద్ధం చేసిన యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం రైతులపైనే కాకుండా అన్ని వ్యవస్థలపై ఉంటుందని స్పష్టం చేశారు. విపత్తుల సమయంలో వాటి ప్రభావం ప్రజలపై పడకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. ఖరీఫ్ సాగు పరిస్థితులపై సమీక్ష సందర్భంగా రాష్ట్రంలో వర్షపాతం లోటును సీఎం ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా 50.7 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. ప్రకాశం, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో అత్యధిక లోటు ఉందని వెల్లడించారు. ఖరీఫ్‌లో 30.84 లక్షల హెక్టార్లలో సాగు జరగాల్సి ఉండగా 79 శాతం భూముల్లోనే సాగు పనులు ప్రారంభమయ్యాయని వివరించారు. పప్పుధాన్యాల సాగు మెరుగ్గా ఉన్నప్పటికీ నూనెగింజల సాగు తక్కువగా ఉందన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో పంటలపై ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. ఇప్పటికే సిద్ధం చేసిన కంటింజెన్సీ ప్లాన్‌ను పరిస్థితులకు అనుగుణంగా సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.

## మీ ఆస్తులు..

### మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి




మోటకొండూరు: కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?" అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఆపేశారని విమర్శించారు. యాదాద్రి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రేవంత్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. సాధారణ యువతకు లబ్ధి చేకూరలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదని ఆక్షేపించారు. " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? ఇక్కడ యాత్రలు చేయడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎంపీలు దిల్లీలో కొట్లాడాలి. మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి" అని హరీశ్‌రావు అన్నారు.కాంగ్రెస్ నేతలు ప్రైవేటు ఆస్తులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?అని ప్రశ్నించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలనకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. దాడులు చేస్తామన్నవారిని బందోబస్తుతో పంపిస్తున్నారని, తాము నిరసన చేస్తామంటే ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని ఆక్షేపించారు. ఫాంహౌస్‌ల చుట్టూ తిరుగుతున్న వారిని పోలీసులు ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు.

## దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

మొదటి పేజీ తరువాయి

సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. దేశంలో, రాష్టం లో పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు.

భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు ఇచ్చి ఆ భూమిపై హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ, అలాగే పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు.

భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానం అని స్పష్టం చేశారు.

దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన దొరవారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తరఫున దళిత కుటుంబాలకు తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని "మీ అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని ఆయన అన్నారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి విషప్రచారాన్ని నమ్మవద్దు. " అని మంత్రి పేర్కొన్నారు. దళితులను

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 21,2026

## వినాయక చవితి సందర్భంగా పలు ప్రాంతాల్లో బండి రమేష్ గారు ప్రత్యేక పూజలు

**కూకట్‌పల్లి సెప్టెంబర్ 20 జన తెలంగాణ**



కూకట్‌పల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని లిటీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, శ్రీ గణేష్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ఆర్ఎస్‌పి కాలనీ, వసంత్ నగర్, కేపీహెచ్‌బీ 5వ ఫేజ్, బాలాజీనగర్ రోడ్ నంబర్-3, కేపీహెచ్‌బీ వన్ సిటీ, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బండి రమేష్ సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాల్లో కూడా బండి రమేష్ గారు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వ్యాపారవేత్తను గెస్ హౌస్ కు రమ్మన్నది ఎవరు?

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్.**

**హైదరాబాద్ సెప్టెంబర్ 20 జన తెలంగాణ**

ఎల్ నినో కంటే, ఎల్ కాంగో వల్లనే తెలంగాణకు నష్టం.
కాంగ్రెస్ ఎంపిలు జీతాలు తీసుకుంటూ,ప్రైవేట్ ఆస్తులపై పోరాడుతరా?
లిమహిళా వ్యాపారవేత్తను గెస్ హౌస్ కు రమ్మన్నది ఎవరు?
గెస్ట్ హౌస్ ఎవరిదో తేల్చాలనీ డిమాండ్ చేశారు
భూముల సర్వే చేయాల్సింది అధికారులా?కాంగ్రెస్ ఎంపి లా?
తెలంగాణ ప్రజలు 2024 లో ఓట్లేసి 8 మంది కాంగ్రెస్ , 8 మంది బిజెపి ఎంపిలను గెలిపిస్తే,
కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేట్ వ్యక్తుల ఆస్తుల మీద కల్లు తాగిన కోతుల వలే పోలీస్ పహారా లో దాడులు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
అజీజ్ నగర్ లో పోలీస్ పహారాలో మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అద్దంకి దయాకర్ లు బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు గారి ప్రైవేట్ ఆస్తులపై దాడికి వెళ్లారు.
డిజిపి తెలంగాణలో అసలు పోలీస్ వ్యవస్థ ఉందా?
నేను కూడా రేపు మీ ఇంటికి రావచ్చా? ఇతర ప్రైవేట్ ప్రజల ఆస్తుల పైకి వెళ్తే ఊరుకుంటారా?
కాంగ్రెస్ నాయకులు ముందే సమాచారం ఇచ్చి,సోషల్ మీడియాలో ప్రకటించి,వందలాది మందితో బిఆర్ఎస్ నాయకుల ప్రైవేట్ ఆస్తులపైకి పోతుంటే ఏం చేస్తున్నారు? ముందస్తు అరెస్టులు ఎందుకు చేయడం లేదు.?

### ప్రైవేట్ ఆస్తులపైకి పోవచ్చని చట్టంలో ఎక్కడ ఉంది?

అరికెపూడి గాంధీ గతంలో పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వందలమందితో, కూకట్ పల్లి నుండి కొండాపూర్ కు వెళ్లి ఎలాగైనా చంపుతానని బెదిరించి వెళ్లారనీ
ఇది కూడా అలాంటిదే, పోలీసులే రక్షణ కల్పించడం విడ్డూరంగా ఉంది.
మొన్న కాంగ్రెస్ నాయకులు సిద్దపేటలో హరీష్ రావు ఫాం హహౌజ్ కు వెళ్తే 3000 మంది పోలీసుల బందోబస్తు పెట్టి పంపారు ఇదికాక న్యాయం డిజిపి .?
మీ పొలం మీదికి వస్తే ఊకుంటరా డిజిపి
మీ ముఖ్యమంత్రి గారి పొలం మీదికి వస్తే ఊరుకుంటరా? అరెస్ట్ చేసి జైలుకు పంపుతరు కదా. అని వెల్లడించారు
ఎవరైనా అక్రమంగా ఆస్తులు సంపాదిస్తే... ప్రభుత్వ రంగ సంస్థలు ఎన్నో ఉన్నాయి.
సర్వే ,రెవెన్యూ, పోలీస్ , స్టాంప్స్ అండ్ రిజర్వేషన్ల శాఖలు ఉన్నాయి. వారికి ఆదేశాలు ఇచ్చి అక్రమ ఆస్తులపై విచారణ జరిపించవచ్చు కదా?
మంత్రుల ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ కి చెప్పి అధికారులకు చెప్పి విచారణ చేయించవచ్చు కదా. అని
కానీ ఇదేం డ్రామా? ఇందుకేనా ప్రజలు ఓట్లేసి ఎంపిలు,ఎమ్మెల్యేలుగా గెలిపించి అధికారం ఇచ్చింది.
మూడేళ్లలో అధికారంలో కి వచ్చిన తర్వాత ఎందుకు ఇలా చేస్తున్నారు? మొదటి రోజే ఎందుకు ఈ పని చేయలేదు?
జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ, ఎమ్మార్వో, ఆర్డిఓ కు లేఖ రాసి రివ్యూ చేయించండనీ
బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు వేసుకొని వచ్చి... వాస్కోడిగామా లాగా ఏదో కొత్తది కనిపెట్టినట్టు లైవ్ మీడియా పెట్టి... టెలికాస్ట్ చేయిస్తరు. ఇదేనా తెలంగాణ ప్రజలు కోరుకున్నదన్నారు
తుమ్మలూరు మహేశ్వరం నుండి కొందరు రైతులు భవన్ కు వచ్చారు. అధికారుల మీద నమ్మకం లేదు రైతులకు.
యాదగిరి,నరేష్ వ్యక్తులకు వారి పూర్వికుల నుండి టెనెంట్స్ హక్కులు ఉన్నాయి.హక్కు ప్రకారం న్యాయం చేయాలని
ఎంత మంది అధికారుల దగ్గరికి వెళ్లినా పట్టించుకోలేదు.
అందుకే తెలంగాణ భవన్ కి వచ్చాం. అని
వారికి 51 ఎకరాల భూమి ఉంది, వాళ్ల తాత చనిపోయారు వీరి పేరు మీద పట్టా చేయాలని ఎమ్మార్వోను కలిసి,
ఫిబ్రవరి 3 న ఫిర్యాదు చేస్తే,మార్చి 12 న ఎమ్మార్వో రిపోర్ట్ ఇచ్చారు. 371,372 ,373, 377 లో గద్దగోటి ఎల్లయ్య గారు ఎవరికి అమ్మడం కాని అగ్రిమెంట్ కానీ చేయలేదని తెలిపారు
ఎమ్మార్వో రిపోర్ట్ ఆధారంగా కలెక్టర్ గారిని కూడా కలిశారు. కానీ తిరిగి ఎమ్మార్వో దగ్గరికి వెళ్తే వారం రోజుల తర్వాత, మార్చి 30న ఇంకో రిపోర్ట్ ఇచ్చారు.
ఇది తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారనీ
మనోహర్ రెడ్డి అనుచరులు ఆ భూమి చుట్టూ బ్లూ షీట్స్ కట్టి,




జెబి ఇన్ ఫ్రా , భువన్ ఇన్ ఫ్రా, కాంక్రీట్ ఇన్ ఫ్రా. కంపెనీల పేర్లతో బోర్డులు పెట్టి,
అనిల్ కుమార్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి శివ కుమార్ రెడ్డి అవినాష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తులు కబ్జా చేసి, వెంచర్ చేసి,ప్లాట్లు చేసి అమ్ముతున్నారనీ
ఎమ్మెల్యేలు,ఎంపిలు మీకు దమ్ముంటే,మీకు పేదల మీద ప్రేముంటే ఇక్కడికి వెళ్ళండి.
దీనిపై బిఆర్ఎస్ తరుపున ఎమ్మార్వోను కలుస్తాం. ఎందుకు రిపోర్ట్ మారిందో అడుగుతుం. అని డిమాండ్ చేశారు
అక్కడి ప్లాట్లు కొనే ప్రజలు జాగ్రత్త. మోసపోవద్దు.
ఈ విధంగా కాంగ్రెస్ నాయకుల భూ దోపిడీ గురించి బయటపెడితే, కాంగ్రెస్ నాయకులు బండారం బయటపడుతుందని భయపడి బిఆర్ఎస్ నాయకుల ఫాం హౌస్ ల చుట్టూ తిరుగుతున్నారన్నారు
కాంగ్రెస్ ఎంపిలు,ఎమ్మెల్యేలు దమ్ముంటే నాదర్ గుల్ లో 372 ఎకరాల పై పొంగులేటి రోజుకో బోర్డు పెడుతున్నారు. అక్కడికి వెళ్లాలి.
22ఎ కింద లక్షల ఎకరాల భూములు పెట్టి పేదలను బాధపెడుతున్నారు, వారి దగ్గరికి వెళ్లాలి కదా.. అని
22ఎ లో జరిగిన అత్యంత దారుణమైన విషయం,
సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం, కొల్లూరు లో ఎక్స్ సర్వీస్ మెన్ భూమి, అన్యాయంగా అక్రమంగా బొడ్డు వినోద్ కుమార్ అనే పేరు మీదికి మారింది.
ఈ విషయం ఎమ్మార్వో,ఆర్డిఓ ఎవరికి తెలియదనీ
1645/1978 అనే లింక్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలో పెట్టారు కానీ అది కూడా ఇతరులది.ఇలా ఫేక్ డాక్యుమెంట్లు పెట్టి భూ దోపిడీ చేస్తున్నారు.
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 3 గంటలు అసెంబ్లీలో అన్ని అబద్ధాలే చెప్పారనీ వివరించారు
మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపి కదా.. అదే పార్లమెంట్ నియోజకవర్గంలోని, గద్వాల జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న బాధితుని ఇంటిని కూలగొట్టారు. అక్కడి కి ఎందుకు పోలేదు.
సిగ్గు శరం చీము నెత్తురు ఉంటే బాధిత కుటుంబానికి కనీసం ఇందిరమ్మ ఇల్లు ప్రకటించాలి కదా. దాడి గురించి బాధితులు చెప్పేదాక పోలీసులకు తెలియదన్నారు
ఇప్పటికీ కలెక్టర్, సంక్షేమ మంత్రి ఆ కుటుంబం దగ్గరికి వెళ్లలేదనీ
అదే పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జూరాల ప్రాజెక్టు గేట్లు రైతులే బలవంతంగా ఎత్తేశారు.
ఇందుకేనా మీరు ఎంపి అయ్యింది?
ముఖ్యమంత్రికి పాలన చేతకాదని ప్రజలకు అర్థమైంది.అందుకే ప్రజలే నీళ్లు వదులుకుంటున్నారనీ పేర్కొన్నారు
అజీజ్ నగర్ వెళ్తుంటే కాంగ్రెస్ నాయకులను డిజిపి ఎందుకు అరెస్ట్ చేయలేదు.
పోలీస్ హోం గార్డు మహిళను వెంట్రుకలు పట్టి గుంజుకుపోవడం పోలిసింగ్ అంటరా?
15 రోజుల పాటు మైనర్ అమ్మాయిపై గంజాయి తాగించి రేప్ చేస్తే.. పోలీసు యంత్రాంగం ఏం చేశారనీ గుర్తు చేశారు
కాంగ్రెస్ నాయకులు ట్రాన్స్ జెండర్లకు తేడా ఉందా?
తెలంగాణలో ఎంపీలు 17 మంది.
1 ఎంఐఎం ,8 కాంగ్రెస్, 8 బిజెపి
ఒక్కొక్కరికి నెలకు 1.24 లక్షలు
రోజు అలవెన్స్ 2500
నియోజకవర్గ ఆఫీస్ 87000 నెలకు ఆఫీసు నడవడానికి 75000
ఢిల్లీలో 4 బెడ్ రూం ఇల్లు కనీసం నెలకు రెంట్ 5 లక్షలు. కానీ ఫ్రీ
50 వేల యూనిట్ల ఫ్రీ కరెంట్
మంచి నీళ్లు కూడా ఫ్రీ
34 సార్లు ఏటా ఫ్రీ గా విమాన ప్రయాణం.
1 క్లాస్ లో విమాన ప్రయాణం.
కి.మీ 16 రూ
హాస్పిటల్ లో వైద్యం ఉచితం.
నెలకు 8 లక్షల సదుపాయాలు.
ఇది కాకుండా ఏటా 5 కోట్లు 5 ఏళ్లలో 25 కోట్లు ఇస్తారు.
చామల కిరణ్ కుమార్, మల్లు రవి లాంటి వారు చేయాల్సింది... ఫాంహౌస్ ల చుట్టూ తిరగడం కాదనీ
తెలంగాణ సమస్యల గురించి పార్లమెంట్ లో ప్రశ్నలు అడగాలి.
దేశ సమస్యల మీద ప్రశ్నించాలి.
ప్రతి బిల్లు చర్చలో పాల్గొనాలని.
పార్లమెంట్ కమిటీలో ఉండి ప్లభుతావ రంగ పనితీరు పర్యవేక్షించాలి.
స్థానిక నియోజకవర్గాల, ప్రజల సమస్యలు పరిష్కరించాలని.
ఎంపి లాడ్స్ కింద ఇచ్చే 5 కోట్లు ఖర్చు చేయాలనీ డిమాండ్ చేశారు
కానీ ఎంపిలు గల్లీలల్లకు వచ్చి, తెలంగాణ ఉద్యమ కారుల మీద పోరాడుతున్నారు.
తెలంగాణ ఉద్యమం జరిగినపుడు మల్లు రవి కిరణ్ కుమార్ రెడ్డి ఎక్కడున్నారు.
తెలంగాణ పోరాట యోధుల మీద గొడవలు చేస్తున్నారన్నారు
తెలంగాణలో
గత 10 రోజుల్లో 5,6 మర్డర్లు.
రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారుణంగా ఉంది
నాగోల్ లో మర్డర్
వనస్థలిపురం లో మర్డర్
మైనర్ బాలికపై అత్యాచారం.
నిజామాబాద్ లో మర్డర్ అసలు రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ లేదు. హోం మంత్రి లేడనీ విమర్శించారు
రాష్ట్రంలో సరిపడ
సిసి కెమెరాలు లేవు, పోలీసు వాహనాలు లేవు ఎందుకు అమిత్ షా ను అడగడం లేదు.
రైల్వే బడ్జెట్
మెట్రో ప్రాజెక్ట్
రీజనల్ రింగ్ రోడ్డు
తెలంగాణ కు బడ్జెట్ లో వివక్ష.
రైతుల సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడాలి కదా.
ఎల్ నినో ప్రభావం రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తుందనీ తెలిపారు
కానీ ఎల్ కాంగో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుంది.
ఎల్ కాంగో వల్ల భవిష్యత్ తరాలు దెబ్బతింటాయనీ
ఎల్ కాంగో తెలంగాణకు 2023 లో వచ్చింది.
దీని వల్ల పేదల భూములు నిషేధం లో పడుతున్నాయి.
ఏ బిల్లు విడుదల కావాలన్నా 10 శాతం కమీషన్లు
ఎల్ కాంగో భూ దందా ప్రోత్సహిస్తది.
ఎల్ కాంగో అటెన్షన్ డైవర్షన్ చేస్తది.
ఎల్ నినో 10 ఏళ్లకు ఒకసారి వచ్చి ఆగం చేస్తది కానీ, ఎల్ కాంగో రోజు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుంది.
ఎల్ కాంగో ప్రజల సంక్షేమం గురించి కాకుండా... ప్రజా జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
ఎల్ కాంగోలో భూములకు రక్షణ ఉండదు.
ఎల్ కాంగోలో పిల్లలు శవాలవుతున్నారు.
ఎల్ కాంగోలో బంకర్ బెడ్ 15 వేలు కాదు, 33 వేలు
ఎల్ కాంగో లో ప్రజలకు బిపి షుగర్ క్యాన్సర్ వస్తది.
ఎల్ కాంగో మంచి సరుకులు లేవు అన్నీ కల్తీలే.
ఎల్ కాంగోలో గర్భంలో ఉండే పిల్లలకు కూడా కలుషిత ఆహారం. అని
ఎల్ కాంగోలో ప్రజల ఆస్తులు భద్రతా ఉండవు.
శోభా రెడ్డి అనే మహిళ అడ్వర్టైజ్మెంట్ కావాలని ప్రయత్నిస్తూ.. ముఖ్యమంత్రి సన్నిహితుడు కలిస్తే...

గెస్ట్ హౌజ్ రమ్మన్నాడని ఆ మహిళ ట్విట్టర్ లో రాసింది.

సాక్షాత్తు పోక్సో కేసులో కేంద్ర మంత్రి కొడుకును రేవంత్ రెడ్డే కాపాడారు. ఇంక మహిళలకు ఎక్కడ రక్షణ ఉంటది.?
కాంగ్రెస్ ఎంపిలు , ఎమ్మెల్యేలు ఆ గెస్ట్ హౌస్ ఎవరిది, ఆ సన్నిహితుడు ఎవరు? ఎక్కడ ఉంది గెస్ట్ హౌస్ కనిపెట్టి, ఆమె కన్నీళ్లు తుడవండనీ అన్నారు
కోతుల గుంపుల్లా ప్రైవేట్ ఆస్తులపైకి వెళ్లడం కాదు.

బిఆర్ఎస్ ప్రజల వద్దకు పోతుంది. ప్రజల సమస్యలపై పోరాడుతుందన్నారు
బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నట్టే కాంగ్రెస్ నాయకులను కూడా అడ్డుకోవాలి డిజిపి.
బండి సంజయ్ కి తెలంగాణలో రాజకీయం చేసే నైతిక అర్హత లేదు. ముందు ఆయన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోవాల
పోక్సో చట్టాన్ని తయారు చేసిన కేంద్ర హోం శాఖలోనేనీ డిమాండ్ చేశారు ఉంటూ... పోక్సో కింద ఆరోపణలు ఎదుర్కొంటూ ఉన్న బండి సంజయ్ స్వచ్ఛందంగా లొంగిపోయి, సంగప్పను తీసుకొని వెళ్లి విచారణకు సహకరించాలి. ఇలా చేయకుండా బండి సంజయ్ ఏ రంగం గురించి,ఏం మాట్లాడినా ఎవరూ నమ్మరు. అని తెలిపారు

## స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి...

**దర్గా కరుణాకర్**
**ప్రకాష్ నగర్ డివిజన్**
**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**కూకట్పల్లి సెప్టెంబర్ 20 జన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశం పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని
ప్రకాష్ నగర్ లోని
905 రేషన్ డీలర్
సుబ్రహ్మణ్యం
రేషన్




షాప్ లో
డివిజన్ అధ్యక్షులు
దర్గా కరుణాకర్
రేషన్ కార్డ్
లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు,
దర్గా కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు,
స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రయోజనాలు మరింత పారదర్శకంగా సులభంగా అందే అవకాశం ఉంటుందన్నారు,
అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు,

## కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**పెద్దపల్లి సెప్టెంబర్ 23 (ప్రభ న్యూస్)**



సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ విజయరమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మరుగునపడిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింధూర స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి సంస్థలు పేద కళాకారులను వాళ్ళ ప్రతిభను గుర్తించేలా ముందుకు రావాలని పేద కళాకారులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ప్రత్యేక కళాకారులకి ఇన్సూరెన్స్ తప్పుగా చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రావుల చైతన్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పేద కళాకారులను గుర్తించాలి

**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**



**పెద్దపల్లి సెప్టెంబర్ 23 జన తెలంగాణ**

సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ విజయరమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మరుగునపడిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింధూర స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి సంస్థలు పేద కళాకారులను వాళ్ళ ప్రతిభను గుర్తించేలా ముందుకు రావాలని పేద కళాకారులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ప్రత్యేక కళాకారులకి ఇన్సూరెన్స్ తప్పుగా చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రావుల చైతన్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పేద కళాకారులను గుర్తించాలి

**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**పెద్దపల్లి సెప్టెంబర్ 23 జన తెలంగాణ**



సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ విజయరమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మరుగునపడిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింధూర స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి సంస్థలు పేద కళాకారులను వాళ్ళ ప్రతిభను గుర్తించేలా ముందుకు రావాలని పేద కళాకారులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ప్రత్యేక కళాకారులకి ఇన్సూరెన్స్ తప్పుగా చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రావుల చైతన్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 17. నవ తెలంగాణ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులకు వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం చాలా శుభసూచకమని అన్నారు. కళాకారులకు ప్రభుత్వ నుండి వచ్చే ఇన్సూరెన్స్ లో తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద కళాకారులను గుర్తింపు నివ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పి రవి మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 21,2026

# వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా ఉత్తిష్ఠ గణపతి ఉత్సవాలు

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ ప్రాచీన కాకతీయుల కోనేరు గంగాజలంతో గణపతి సూక్త, మూలమంత్ర యుక్తంగా తీర్థబిందాభిషేకం, కుంకుమ, హరిద్ర విలేపన, గంధోదకాభిషేకాలు నిర్వహించారు. అనంతరం గణపతి అనుష్ఠానాలు, వేద పారాయణం, చతురావృత్తి తర్పణం చేపట్టారు. మూలమూర్తి ఉత్తిష్ఠ గణపతిని శ్వేతార్కమూల గణపతిగా అలంకరించి అటుకులు, బెల్లం, పాయసం తదితర నైవేద్యాలను సమర్పించారు. నీరాజనం, మంత్రపుష్పం అనంతరం మృణ్మయ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై స్వామివారిని దేవాలయం నుంచి రాగన్న దర్వాజ చిన్నకోవెల వరకు మంగళ వాయిద్యాల మధ్య ఊరేగించారు. మార్గమధ్యంలో ముత్తైదువుల మంగళహారతులతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. "జై బోలో గణేష్ మహారాజ్" అంటూ భక్తుల నినాదాలతో గ్రామోత్సవం వైభవంగా సాగింది. వైభవంగా మహాగణపతి హోమం యాగశాలలో మహాగణపతికి ప్రీతికరమైన



సహస్రమోదకాలు, ఉండ్రాళ్లు, గరక, వివిధ రకాల ఫలపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, నవగ్రహ, శ్రీ సూక్తం, మన్యుసూక్తం మంత్ర పఠనాలతో మహాగణపతి హోమం, మహాయాగం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. అన్నప్రసాద వితరణకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చందుపట్ల సత్యపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, వెలమ సామాజిక వర్గానికి చెందిన గుజ్జ సంపత్రావు, గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రభాకర్ గౌడ్ ఉభయదాతలుగా వ్యవహరించి భక్తులకు సేవలందించారు. కార్యసిద్ధికి గణపతి ఆరాధన

గణపతిని వేదాలు కొలిచాయని, ఉపనిషత్తులు కీర్తించాయని, పురాణాలు బ్రహ్మజ్ఞానం, విష్ణుతత్వం, శివశక్తిని తనలో కలిగిన త్రిమూర్తి అంశంగా పేర్కొన్నాయని పండితులు తెలిపారు. గణపతి రూపంలోని అంతరార్థాన్ని గ్రహించి ఆరాధిస్తే కార్యసిద్ధి కలుగుతుందని వివరించారు. మూషిక వాహనం గర్వానికి ప్రతీకగా భావించబడుతుందని, గర్వం కారణంగా కలిగే కార్యభంగాలను తొలగించేందుకు గణపతి ఆరాధన ఉపకరిస్తుందని పేర్కొన్నారు. సంగీత కచేరీ

సాయంకాలం సూత్రపు అభిషేక్ మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత కచేరీ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్ పర్యవేక్షించగా, వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ప్రజా పాలనలో భాగంగా రామభక్తుల శ్రమదానం.

గ్రామంలోని వివిధ ప్రదేశాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రమైన, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన" స్వచ్ఛతా హి సేవ" పథకంలో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం నందు శ్రీరామ భక్తులతో కలిసి స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు పారిశుద్ధ సిబ్బంది సహకారంతో రామాలయ ప్రాంగణాన్ని , పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఆలయాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరిగెల అలివేలు మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను



గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో ఒక అలవాటుగా మారినప్పుడే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రామాలయంలో ఉన్న నీటి బోరుకు ఉన్న మోటర్ మరమ్మతుకు గురవడంతో రామ భక్తులైన ఏలేటి అశోక్ 1000/-, గబ్బెట ధనలక్ష్మి 1116/-, వెంకట రమణ 516/-, అరిగెల అలివేలు 1116/-, ఎలిపెద్ది భారతమ్మ 516/-, దొడ్డ వెంకటేశ్వర్లు 516/-, గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి 516/-, గోగిరెడ్డి సమ్మిరెడ్డి 516/- దాతల సహకారంతో సమీకరించి నీటి సమస్య పరిష్కారానికై తమ వంతు సహకారాన్ని అందించారు. భక్తితో పాటు సేవా భావాన్ని చాటిన రామ భక్తుల శ్రమదానం స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి ఎస్సీ కాలనీలో ప్రహరీ గోడ, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరుతూ హైదరాబాద్ పూలే ప్రజా భవనం నోడల్ అధికారికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. దండేపల్లి గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీలో ఎల్ఐసీ కాలనీ నిర్మించినట్లు, కాలనీవాసుల అవసరాల కోసం కేటాయించిన స్థలం జున్ను రామయ్య నీళ్ల ట్యాంక్ సమీపంలో రహదారి పక్కన ఉందని వారు తెలిపారు. రహదారి వైపు నుంచి స్థలం వరకు ప్రహరీ గోడ నిర్మించి, అక్కడ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్క్



ఏర్పాటు చేస్తే పిల్లలు ఆటలతో పాటు చదువుకోవడానికి, వ్యాయామం చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని, పెద్దలు సైతం కూర్చొని పత్రికలు చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అలాగే కాలనీలో జరిగే వివాహాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు వచ్చే ప్రజలు కూర్చునేందుకు కూడా ఈ స్థలం ఉపయోగపడుతుందని వివరించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత రేణిగుంట్ల సాంబయ్య, కట్కూరి రాజేందర్, కట్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే నవీన్ నటించిన ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు తెలుగు సినిమా ఉభయతెలుగు రాష్ట్రాల ప్రజల మార్పులకు మంచి నేతల ఎంపికకు శ్రీకారం కావాలి.

1982 కు పూర్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ నటించిన బొబ్బిలి పులి, కొండవీటి సింహం, సర్దార్ పాపారాయుడు, నా దేశం మొదలగు సంచలనాత్మక తెలుగు సినిమాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంచలనాలు సృష్టించి కోట్లాదిమంది తెలుగు ప్రజల సంపూర్ణ మద్దతుతో తమ ఆరాధ్య నటుడు యుగపురుషుడు శ్రీ ఎన్టీఆర్ నుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేశారు తెలుగు ప్రజలు.

జీతెలుగు చానల్ ద్వారా ఆదివారంరిలీజ్ అయిన వడ్డే నవీన్ నటించిన త్రిమూర్తులు చిత్రం.



కొద్దిమంది కుహనా రాజకీయ నేతలు ప్రజలను వంచిస్తూ చేస్తున్న ప్రస్తుత రాజకీయాలకు నిదర్శనంగా తీసిన చిత్ర తార్కాణమే త్రిమూర్తులు చిత్రం

కొద్దిమందిచేస్తున్నప్రస్తుత కుహనా రాజకీయాలకు కనువిప్పు కలిగించే ఇటువంటి చిత్రాలను ప్రజలు ఆదరించాలి. కుహనా రాజకీయ నాయకులకు తమ తీర్పుల ద్వారా ప్రజలు గుణపాఠం నేర్పాలని చలనచిత్ర అభిమానులు కోరుతున్నారు . మంచి నేతలను తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఈ చిత్రం ద్వారా ప్రజలు కోరుతున్నారు.

సుమారు 25 ఏళ్ల తర్వాత మళ్లీ నటించిన వడ్డే నవీన్ తననటన ద్వారాతెలుగు సినిమా ప్రియుల అభిమానం అందుకున్నారు.

ఈసందర్భంగా వడ్డే నవీన్ ను అభినందిస్తూ త్రిమూర్తులు సినిమాను ఆదరించాలని అభిమానులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బర్ల సూరి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి పట్టణంలోని 3వ వార్డు ఇంద్రానగర్లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బర్ల సూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకా ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందకపోతే తమ వార్డులోని రేషన్ డీలర్ను సంప్రదించి కార్డులను పొందాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి, రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ జువ్వాడి నర్సింగరావుకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల వంశీ, తరి అక్షయ్, ఉల్లెందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరంలో మంత్రి లోకేష్కు ఎమ్మెల్యే మద్దిపాటి ఘనస్వాగతం



రాజమహేంద్రవరం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి 5000/ రూపాయలు అందించడం జరిగింది

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఎల్లికల్ గ్రామానికి చెందిన కాశ మౌని పరశురాముల చారి ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం 5000/ రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ సర్పంచ్ జల్లెల్ల పద్మ కృష్ణ యాదవ్ మరియు ఉప సర్పంచ్ మున్య నాయక్ బైరాపురం తిరుపతయ్య



,మరియు వార్డ్ మెంబర్లు యముకంటి వెంకటేష్, శెట్టిపల్లి లోకేష్, నీరటి శేఖర్, పాలారీ పర్వతాలు ఆరకంటి , ఎముకంటి శ్రీశైలం, జల్లెళ్ల మొగులాల్ బొడ్డుపల్లి సురేష్ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనతా ఫౌండేషన్ సేవలను అభినందించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జనతా ఫౌండేషన్కు సంబంధించిన టీ–షర్ట్ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, జనతా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా నెల్లూరు నగరంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తోందని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.

అదేవిధంగా, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడంలో జనతా ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని ఉపకులపతి కొనియాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా స్వచ్ఛంద సంస్థలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి ప్రసాద్ మాట్లాడుతూ, ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనతా ఫౌండేషన్ కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు వాలంటీర్స్ గా సేవలు చేసే వారికి జనతా ఫౌండేషన్ లోగోతో టీ షర్టు డొనేట్ చేసినటువంటి నరసింహారావు గౌడ్ కి సంస్థలోని సభ్యులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత , జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి ప్రసాద్ పాటు ఫౌండేషన్ మిత్రబృందం సభ్యులు డాక్టర్ బి. వెంకటసుబ్బారెడ్డి, పులి మనోజ్ కుమార్, నరసింహ, భగవాన్ రెడ్డి, విజయ్, రామ్మోహన్, సుమన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనతా ఫౌండేషన్ ప్రతినిధులు ఉపకులపతికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో వజ్రప్రహార్

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కొయ్యూరు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా లూసం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు,అల్లూరి జిల్లా కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాగ్రివాడ పంచాయతీ లూసం గ్రామంలో వజ్రప్రహార్ కార్యక్రమం నిర్వహించారు.

కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ కిషోర్ వర్మ, పోలీస్ సిబ్బంది గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించి గంజాయి సాగు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా




సైబర్ నేరాలు, రోడ్డుభద్రత,మహిళలు--బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. ఓ.టీ.పి బ్యాంక్ వివరాలను అపరిచితులకు ఇవ్వకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. గ్రామంలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అనుమానాస్పద వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజలు--పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను అరికట్టి సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని సీఐ బి. శ్రీనివాసరావు తెలిపారు.

# వృత్తి విద్యా కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి : ఐ. శ్రీనివాస్




వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వృత్తి విద్యా కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ప్రధానోపాధ్యాయుడు ఐ. శ్రీనివాసులు సార్ అన్నారు. ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్ గురజాల పీఎంసీ పాఠశాలలో ఐటీఐ, ఆటోమోటివ్, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులు నైపుణ్య శిక్షణలో భాగంగా శుక్రవారం మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ మరియు మాచర్ల స్కిల్ హబ్ పరిశ్రమలను సందర్శించారు. సంస్థల ప్రతినిధులు సాంకేతిక పరిజ్ఞానం, పని విధానం, నైపుణ్యాలు, భవిష్యత్తులో అందుబాటులో ఉండే కెరీర్ అవకాశాలను విద్యార్థులకు ప్రత్యక్ష పరిశీలన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు పాల్ బాబు సార్,



కె.వి.ఎన్.కె. ప్రసాద్ సార్, ఎం.కె.ఎస్. శాస్త్రి సార్, బాబు రావు సార్, వృత్తి విద్యా ఉపాధ్యాయులు చి. శివ రామకృష్ణ సార్, వి. కిషోర్ బాబు సార్ తదితరులు పాల్గొన్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 21,2026

# డి ఎమ్ జె ఎ సేవలు అవసరం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్ సెప్టెంబర్ 20 జన తెలంగాణ**
దేశవ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటైన డిజిటల్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఐవీజీూ) అధికారిక లోగోను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘనంగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ వేలూరి శివకుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి గొంద్యాల దుర్గాప్రసాద్ ,ఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, జాయింట్ సెక్రటరీ జనరల్ వై. గాయత్రి రెడ్డి పాల్గొని కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. డిజిటల్ మీడియా ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులు, ఫీల్డ్ రిపోర్టర్ల సమస్యలు, అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ వివరాలను సావధానంగా విన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో కష్టపడే డిజిటల్ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం కల్పిస్తామని బరోసా ఇచ్చారు..




అనంతరం జాతీయ అద్యక్షులు వేలూరి శివకుమార్ మాట్లాడుతూ, డిజిటల్ జర్నలిజంలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించేందుకు సంస్థను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీజూ) వద్ద సెక్షన్ 8(1) కింద లైసెన్స్ నెం. 164827, రిజిస్ట్రేషన్ నెం. ఖ88900యూ2025చీూ194539 తో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ (వీ×దీ) గుర్తింపు పొందిన వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ (ఔజీవీజ) సెల్ఫ్-రెగ్యులేటరీ బాడీ నిబంధనలు, ఐటీ రూల్స్




2021 ఎథిక్స్ కోడ్‌ను అసోసియేషన్ ఖచ్చితంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. నకిలీ ఐడీ కార్డులను పూర్తిగా అరికట్టేందుకు ౣౣ.ౢఎయ్ఞ.శీతీస్త్ర పోర్టల్ ద్వారా డైనమిక్ క్యూఆర్ కోడ్ (ఽ= జశీఽవ) ఆధారిత ఐడీ కార్డుల వ్యవస్థను తీసుకొచ్చినట్లు వెల్లడించారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రమాద బీమా, రైల్వే, బస్సు పాసులు, అక్రిడిటేషన్లలో న్యాయమైన ప్రాధాన్యత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద గళం విప్పుతామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 17 జన తెలంగాణ**
కాంగ్రెస్ ప్రభుత్వంలో జానపద కళాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులకు వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం చాలా శుభసూచకమని అన్నారు. కళాకారులకు ప్రభుత్వ నుండి వచ్చే ఇన్సూరెన్స్ లో తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద కళాకారులను గుర్తింపు నివ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పి రవి మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)**
కాంగ్రెస్ ప్రభుత్వంలో జానపద కళాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులకు వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం చాలా శుభసూచకమని అన్నారు. కళాకారులకు ప్రభుత్వ నుండి వచ్చే ఇన్సూరెన్స్ లో తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద కళాకారులను గుర్తింపు నివ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పి రవి మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ శాస్త్రంలో కెజియా ఎలిజబెత్ కు పీహెచ్.డీ.

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, పర్యావరణ శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎం. కెజియా ఎలిజబెత్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హరిత పద్ధతిలో సంశ్లేషించిన మెటల్ సల్ఫైడ్ నానోపార్టికల్స్, వ్యవసాయం, మురుగునీటి శుద్ధి, సూక్ష్మజీవనాశక చర్యలో వాటి అనువర్తనాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ జీవ (పర్యావరణ) శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఎలిజబెత్ చేసిన డాక్టరల్ పరిశోధన, మొక్కల ఆధారిత పదార్థాలను ఉపయోగించి మెగ్నీషియం సల్ఫైడ్ (వీస్తూ) ఫెర్రస్ సల్ఫైడ్ (ఖీమా) నానోపార్టికల్స్ యొక్క పర్యావరణ అనుకూల సంశ్లేషణను అన్వేషించిందని తెలియజేశారు. ఈ సంశ్లేషణ చేసిన నానోపార్టికల్స్ విత్తన అంకురోత్పత్తిని పెంచడంలో, రోడమైన్ బి డైని విచ్ఛిన్నం చేయడంలో, సూక్ష్మజీవనాశక వ్యాధికారకాలను



ఎదుర్కోవడంలో ఆశాజనకమైన సామర్థ్యాన్ని ప్రదర్శించాయన్నారు.వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి, రంగులతో కలుషితమైన మురుగునీటిని శుద్ధి చేయడానికి, సూక్ష్మజీవుల సవాళ్లను పరిష్కరించడానికి పర్యావరణ అనుకూల పద్ధతిలో సంశ్లేషణ చేసిన నానోకణాలు సుస్థిర పరిష్కారాలుగా ఉపయోగపడతాయని, తద్వారా హరిత నానోటెక్నాలజీ పురోగతికి దోహదపడతాయని ఈ అధ్యయనం నిరూపించిందని వివరించారు.డాక్టర్ ఎలిజబెత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఈ పరిశోధనలో ఆమె చేసి గణనీయమై కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు డాక్టర్ ఉమాదేవిని కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జనం వేళ పర్యావరణ నినాదం...

### 1571వ మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వనవిహార్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, పర్యావరణ స్పృహకు ప్రతీకగా నిలిచాయి.
అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, నేడు గణేష్ నిమజ్జనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా వరల్డ్ రికార్డ్ గ్రహీత, బాల ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ పాల్గొన్నారు. ఆధ్యాత్మికతకు, పర్యావరణ పరిరక్షణకు ముడిపెడుతూ ఆయన తన 'వాక్ ఫర్ ట్రీస్' యజ్ఞం లో భాగంగా, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ గారితో కలిసి వనవిహార్ ఆవరణంలో తన 1571వ మొక్కగా జమ్మి మొక్కను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు.



**ఈ వేడుకలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఘట్టం**

విశ్వామిత్ర చౌహాన్ మెడలో ఉన్న 'వృక్షో రక్షతి రక్షితః అనే ట్యాగ్ ను అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ గారి సూచన మేరకు విశ్వామిత్ర చౌహాన్ చేతుల మీదుగా వినాయకుడి మెడలో వేయించడం జరిగింది. చెట్టును రక్షిస్తే చెట్టు మనల్ని రక్షిస్తుందనే సందేశాన్ని వినాయకుడి ద్వారా సమాజానికి తెలియజేయడం అందరినీ ఆకట్టుకుంది. ఇది భక్తితో పాటు పర్యావరణ బాధ్యతను గుర్తుచేసే అద్భుత ఘట్టంగా నిలిచింది.
ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ.. "ఇలాంటి పవిత్రమైన రోజున నాతో కలిసి జమ్మి మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విగ్రహాన్ని నిమజ్జనం చేయడమే కాదు, ఒక మొక్కను నాటడం కూడా నిజమైన పూజ. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ శ్రేయస్సు కోసం పాటుపడాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట

### • ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వాకిటి శ్రీహరి

దేవరకద్ర.రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు రాష్ట్ర క్రీడ పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక,మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి . దేవరకద్రలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.....
ప్రాంతీయ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కురుమూర్తి స్వామి ఆలయానికి రహదారి సదుపాయం కల్పించడంపైనా దృష్టి సారించామన్నారు. కురుమూర్తి స్వామి ఆలయానికి రహదారి నిర్మించాలన్న కనీస ఆలోచన కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాలేదన్నారు.మదనాపురం వద్ద 6 కోట్ల తో ఊక వాగు



వంతెన నిర్మాణం చేపట్టి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలనలో నాసిరకం వంతెనలు నిర్మించారని విమర్శించిన మంత్రి.. ప్రస్తుతం నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

#### మహిళా సాధికారతకు ప్రాధాన్యం

మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల నిర్వహణకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల ద్వారా మహిళల పేర్లతో ప్రయోజనాలు అందిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణలోనూ మహిళా సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

#### ప్రజా ప్రభుత్వంలో విద్యకు భారీగా నిధులు

పేద విద్యార్థులు కడా ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. విద్యార్థుల కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడంతో పాటు పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిదన్నారు.

#### సంక్షేమానికి పెద్దపీట

ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు.

## హంటర్ హిల్స్‌లో ఘనంగా గణపతి హోమం

### 31వ డివిజన్‌లో భక్తిశ్రద్ధలతో పూజలు



31వ డివిజన్ హంటర్ హిల్స్‌లో ఆదివారం గణపతి హోమం కమిటీ ఆధ్వర్యంలో గణపతి హోమం ఘనంగా నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహం కోసం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సంకల్పంతో ఈ హోమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి మాధవి రమేష్, చల్ల ఉమా హన్మంత్, లాకావత్ సంధ్య కర్ణాకర్, గాయపు విజయ లింగా రెడ్డి, ఏర్పాటి స్రవంతి దిలీప్ కుమార్ ,బాధవత్ సరిత బాలాజీ, లకావత్ రజిత నరేష్, వంకుడోత్ స్వరూప అమిత్ షా దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటి మెడల్స్ సాధించిన విద్యార్థులు....

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.అస్మిత ఖేలో ఇండియా సౌత్ జోన్ కోఆర్డినేటర్ పాషాబై, ఇండియా కోచ్ డాక్టర్ మాక్స్వెల్ ఆధ్వర్యంలో ఈనెల 19,20



తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వేలో డ్రం సైకిలింగ్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ ట్రాక్ సైక్లింగ్ 500మీ .పోటీలలో, నారాయణపేట జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 26 మంది బాలికలు పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి మెడల్స్ సాధించినట్లు ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ట్రాక్ సైకిలింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన బాలికలు:-14 సంవత్సరాల లోపు సి .దుర్గ కాశీస్యపథకం నర్వ, శ్రీ చందన 4వ స్థానం మక్తల్, 16 సంవత్సరాలలోపు సంజన కాశీస్య పథకం నాగర్ కర్నూల్,జ్యోతి 4వ స్థానం మహబూబ్నగర్, సౌజన్య 5వ స్థానం నర్వ, 18 సంవత్సరాల లోపు విద్య శ్రీ కాంస్య పథకం మహబూబ్నగర్, ఉమెన్ ఎలైట్ రాధమ్మ కాంస్య పథకం నర్వ, త్రివేణి రాయికోడ్ 4 వ స్థానం పొందినట్లు బి.గోపాలం తెలిపారు. అస్మిత కేలో ఇండియా రాష్ట్ర స్థాయి ట్రాక్ సైకలింగ్ పోటీలలో మెడల్స్ ,ప్రశంసా పత్రాలు పొందిన సైకిలింగ్ రైడర్స్ కు డాక్టర్ మాక్స్వెల్, బి.గోపాలం సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అవంతి ,త్రివేణి ,తల్లిదండ్రులు సుధ, బాల్ రాజ్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహావిష్కరణకు తరలిరండి..

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి

నారాయణపేట జిల్లా. మక్తల్ పట్టణంలో ఈ నెల 21న ఎబివిపి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద విగ్రహావిష్కరణకు మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ ముఖ్య అతిథిగా హాజరవుతారని, మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం స్థానిక రాంలీలా మైదానంలో సభ ఉంటుందన్నారు.



## మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఏకగ్రీవ ఎన్నిక .

### అధ్యక్షుడిగా మామిళ్ల పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి గా రాజు పెయింటర్

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. నూతన ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఎన్నిక మిత్రులను.అభినందించిన సలహాదారులు అంజన్ ప్రసాద్, దేవసూగురు



సురేందర్, బాల్ రాజ్ మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా కమిటీని ఆదివారం సీనియర్ జర్నలిస్టులు, సలహాదారులు అంజన్ ప్రసాద్, దేవసూగూరు సురేందర్, మద్వార్ బాల్ రాజ్ (సాక్షి విలేకరి) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలో ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) అధ్యక్షులుగా మామిళ్ళ పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా రాజు పెయింటర్, అధ్యక్షులుగా ఎల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సురేష్ గౌడ్, రఘు, కోశాధికారిగా గోవింద్, కార్యదర్శులుగా ప్రదీప్, సి. సురేష్, కర్నె బాల్ రాజ్, హరిక్రిష్ణ , ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యులుగా నూర్ పాషా, కార్తీక్, వెంకట్ రెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన ఐక్యత కోసం నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు. ఎన్నికైన అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

పండగ ఆఫర్ల కోసం ఎదురు చూస్తున్నారా? అయితే గుడ్‌న్యూస్. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ‘గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2026’ సేల్ తేదీని ప్రకటించింది. అక్టోబర్ 8 నుంచి ఈ సేల్ ప్రారంభం కానుంది. మరో ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ కూడా ‘బిగ్ బిలియన్ డేస్ 2026’ సేల్ తేదీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇది అక్టోబర్ 9న రాబోతుంది. పండగ సీజన్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్ సేల్ కంటే ఒక్కరోజు ముందుగానే అమెజాన్ సేల్ రావడం గమనార్హం. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్లకు అక్టోబర్ 8నే సేల్ ప్రారంభమవుతుంది. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌లో భాగంగా ఎస్‌బీఐ డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు 10 శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తామని అమెజాన్ తన మైక్రోసైట్‌లో పేర్కొంది. ప్రైమ్ మెంబర్లకు 10 శాతం వరకు అదనపు ఆఫర్లు ఉంటాయని తెలిపింది. సేల్ ఎప్పటివరకు అనేది మాత్రం వెల్లడించలేదు. 8 పీఎం డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, టాప్ 100 డీల్స్, మెగా డీల్స్ పేరుతో పలు రకాల ఆఫర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఆఫర్ల వివరాలు సేల్ తేదీ దగ్గర పడే కొద్ది వెల్లడికానున్నాయి.




## ఈ వారం ఐపీఓలు: 6 పబ్లిక్ ఇష్యూలు.. రూ.3,825 కోట్లు




ఈ వారం కూడా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూ సందడి కొనసాగనుంది . ఆరు కంపెనీలు దాదాపు రూ.3,825 కోట్లు నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఐపీఓకు వస్తున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్, వర్మోరా గ్రానిటో వంటి కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఐపీఓ నిధులను మూలధన వ్యయం, వ్యాపార విస్తరణ, రుణాల చెల్లింపులు వంటి అవసరాల కోసం ఆయా కంపెనీలు వినియోగించనున్నాయి.
గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

### ఆరు ఐపీఓలు ఇవే..

హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్ మద్దతు ఉన్న ఎలివేట్ క్యాంపసెస్ ఈ వారంలో వచ్చే అతిపెద్ద ఐపీఓ. రూ.2,100 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 23న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.343 -362గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు.
టైల్స్, బాత్‌వేర్ తయారీ కంపెనీ వర్మోరా గ్రానిటో రూ.708 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.140-148గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 22న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 24న ముగియనుంది.
ఇంటిగ్రేటెడ్ స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఏ-వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.405 కోట్ల నిధులను సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.385- 405గా నిర్ణయించింది. సెప్టెంబర్ 24న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 28న ముగియనుంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.
ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఆర్మీ ఇన్ఫోటెక్ రూ.300 కోట్ల నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఒక్కో షేరు ధర రూ.350-375గా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ తాజా షేర్లను మాత్రమే విక్రయించనుంది.
ఈపీసీ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లు నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ. 175- 185గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది.
అడ్రాయిట్ ఇండస్ట్రీస్ (ఇండియా) రూ.151 కోట్ల నిధుల సమీకరణతో సెప్టెంబర్ 23న ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ.126- 134గా కంపెనీ నిర్ణయించింది.

### లిస్టింగ్ ఇలా..

సెప్టెంబర్ 23న హీరో మోటార్స్, ఎస్ఎస్ రిటైల్స్, జిందాల్ సుప్రీం కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. సెప్టెంబరు 24 ఎన్ఎస్ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్టింగ్‌కు రానున్నాయి.

## చంద్రశేఖరన్ నియామకం చెల్లుబాటు కాదు: టాటా ట్రస్ట్స్

బోర్డు
కాబట్టి తీర్మానం

దిల్లీ: టాటా గ్రూపులో ముసలం రోజురోజుకూ తీవ్రమవుతోంది. టాటా సన్స్ (ఝు ంశీఅం) బోర్డు సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఛైర్మన్‌గా పునర్నియమిస్తూ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని, అది చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్ వాదిస్తోంది. ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్ల మెజారిటీ సమ్మతి అవసరం అని పేర్కొంది. సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో బోర్డు డైరెక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆమోదించారు. అయితే, బోర్డులో అతిపెద్ద వాటాదారు అయిన టాటా ట్రస్ట్ ఈ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టాటా సన్స్‌లో సుమారు మూడింట రెండు వంతుల వాటా కలిగిన టాటా ట్రస్టులకు ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా.. చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా ఓటు వేశారు. బోర్డులోని టాటా ట్రస్టుల నామినీ అయిన వేణు శ్రీనివాసన్ మాత్రం చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు మద్దతు తెలిపారు.

సమావేశంలో ఎలాంటి ప్రతిష్టంభన లేదని టాటా ట్రస్ట్ పేర్కొంది. ట్రస్ట్ నామినేట్ చేసిన ఇద్దరు డైరెక్టర్లలో ఒకరు వ్యతిరేకంగా ఓటు వేశారు కాబట్టి తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొందలేదని ఓ ప్రకటనలో పేర్కొంది. “టాటా





సన్స్ బోర్డులో ఇద్దరు టాటా ట్రస్ట్ నామినీలు ఉన్నారు. ఇద్దరిలో మెజారిటీ అంటే ఇద్దరు. ఒకరు కాదు. సెప్టెంబర్ 17న ఒక డైరెక్టర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అందువల్ల ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ల అనుకూల మద్దతు లభించలేదు. పూర్తిగా ఆమోదం పొందలేదు” అని టాటా ట్రస్ట్ పేర్కొంది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కు 66 శాతం వాటా ఉంది.
బోర్డు గణనతో సంబంధం లేదని, ఆర్టికల్స్ ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని టాటా ట్రస్ట్ చెబుతోంది. “ఓటు ఫలితం 4:1గా ఉన్నా లేదా ఇంకో సంఖ్య ఉన్నా సంబంధం లేదు. ఒక నిబంధనకు లోబడి తీర్మానం జరిగిందా? లేదా అనేది ముఖ్యం. తాజా ఉదంతంలో అలా జరగలేదు” అని ట్రస్ట్ పేర్కొంది. కాస్టింగ్ ఓటు వాదననూ టాటా ట్రస్ట్ తిరస్కరించింది. మొత్తం బోర్డు స్థాయిలో ఓట్లు సమానంగా వచ్చినప్పుడు మాత్రమే ఛైర్మన్ స్థానంలో నోయల్ టాటా కాస్టింగ్ ఓటు వాడుకలోకి వస్తుందని స్పష్టం చేసింది. మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ తొలగింపునకు సంబంధించిన వ్యాజ్యం సందర్భంగా టాటా సన్స్ ఇవే

## హెర్నీటా హాఫ్ సెంచరీ.. గోదావరి గోల్డెన్ ఈగల్స్ విజయం

మంగళగిరి: డబ్ల్యూపీఎల్‌లో భాగంగా వైజాగ్ ఫైర్ బర్డ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోదావరి గోల్డెన్ ఈగల్స్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. 135 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన వైజాగ్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమైంది. పెండ్యాల సరయు 34, ఆయేషా సింగ్ 34, విశ్వశ్రీ 22 రన్స్ చేశారు. గోదావరి బౌలర్లలో అక్షయ 3 వికెట్లు పడగొట్టింది. విన్నీ సుజన్, సృష్టి శేఖర్, వైష్ణవి తలో వికెట్ తీశారు. అక్షయ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 3 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.
అంతకు ముందు బ్యాటింగ్ చేసిన గోదావరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 134/9 పరుగులు చేసింది. హెర్నీటా ఫ్లవియా పెరీరా 61లి పరుగులతో సత్తా చాటింది. మిగతా బ్యాటర్లెవరూ అంతగా రాణించలేదు. వైజాగ్ బౌలర్లలో సాయి తన్మయి, రిషిక చెరో 3 వికెట్లు పడగొట్టారు. శర్వాణి, యశస్విని, శరణ్య తలో వికెట్ తీశారు.






## ఆసియా క్రీడలు.. స్పృహ తప్పి పడిపోయిన భారత అథ్లెట్

జపాన్‌లో ఆసియా క్రీడలు ఘనంగా జరుగుతున్నాయి. భారత్‌కు చెందిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (వీహూ) ఫైటర్ వరుణ్ సన్యాల్ అస్వస్థతకు గురయ్యాడు. ఆదివారం క్రీడల్లో పాల్గొనడానికి సిద్ధమవుతుండగా.. అతడు క్రూయిజ్ షిప్‌లో స్పృహ తప్పి పడిపోయినట్లు ఎంఎంఏ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు నిఖిల్ కుందేరా వెల్లడించారు. నేపాల్‌కు చెందిన అథ్లెట్ వరుణ్ సన్యాల్‌ను గమనించి.. సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉంది. అనారోగ్యం కారణంగా అతడు క్వార్టర్ ఫైనల్ నుంచి డిస్క్వాలిఫై అయినట్లు సమచారం. ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ కుమారుడే వరుణ్ సన్యాల్.

## సెమీస్‌లో బంగ్లా చిత్తు.. ఫైనల్‌లో భారత అమ్మాయిలు





ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో పతకం ఖాయమైంది. క్రికెట్‌లో భారత మహిళా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. దీంతో శ్రీలంకతో తుది పోరులో తలపడనుంది. మంగళవారం ఫైనల్ జరగనుంది. ఇక కాంస్య పతకం కోసం పాకిస్థాన్ - బంగ్లాదేశ్ తలపడతాయి.
టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (100లి: 49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకం బాదేసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ (40), స్మృతి మంధాన (37) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 15.4 ఓవర్లలో 81 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ దిలారా అక్తెర్ (27) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, నందని శర్మ 3, శ్రీ చరణి 2.. క్రాంతి గౌడ్, శ్రేయాంక పాటిల్ తలో వికెట్ తీశారు.

### షఫాలీ ధనాధన్..

ఆసియా కప్ నుంచి మంచి ఫామ్‌లో ఉన్న షఫాలీ వర్మ.. ఇప్పుడు ఆసియా గేమ్స్‌లోనూ అదే జోష్ కొనసాగిస్తోంది. ఇక సెమీస్‌లో బంగ్లా బౌలింగ్‌ను ఊచకోత కోసింది. చివరి ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండిపోయిన ఆమె.. సిక్సర్ల వర్షం కురిపించింది. స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. గుణాలన్ కమలిని (3) విఫలమైనా.. హర్మన్‌తో కలిసి షఫాలీ మరింత దూకుడుగా ఆడింది. 94 పరుగులు జోడించింది. ఆఖర్లో రిచా ఘోష్ (9లి) సిక్స్ కొట్టడంతో భారత్ స్కోరు 190ం

## వలవరిన్ అద్భుతం.. సింగిల్స్‌లోనూ సిల్వర్ మెడల్

### ఎలావెనిల్, సోనమ్ ఉత్తమ్ మస్కర్, విదర్భ కె వినోద్

ఆసియా క్రీడల్లో (ూంఱుఅ +ఘఎవం 2026) భారత యువ షూటర్ ఎలావెనిల్ వలవరిన్ అద్భుతం చేసింది. ఇప్పటికే టీమ్ విభాగంలో రజతం సాధించిన ఆమె.. వ్యక్తిగత విభాగంలోనూ పతకం సొంతం చేసుకుంది. 10 మీటర్ల రైఫిల్ విభాగంలో రెండో ప్లేస్ సాధించింది. జపాన్‌కు చెందిన హినట టైచి 253 పాయింట్లు సాధించి స్వర్ణం కైవసం చేసుకుంది. వలవరిన్ 252.4 పాయింట్లతో సిల్వర్ మెడల్‌ను దక్కించుకుంది. సౌత్ కొరియా షూటర్ బాన్ హ్యోజిన్ (230.4) మూడో ప్లేస్‌లో నిలిచి కాంస్యం అందుకొంది.



### టీమ్ ఈవెంట్‌లోనూ..

అంతకుముందు ఆసియా క్రీడల్లో (2026) భారత్‌కు తొలి పతకం షూటింగ్ విభాగంలో వరించింది. మహిళల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రజత పతకాన్ని సాధించింది. ఎలావెనిల్ వలరివన్, సోనం, విదర్భ వినోద్‌ల త్రయం అద్భుత ప్రదర్శనతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ విభాగంలో చైనా స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.

# రెండు భాగాలూ... ఏకకాలంలో!




కొనసాగింపు చిత్రాలు, యూనివర్స్ సినిమాలు, ఫ్రాంచైజీలు... ఇలా కొత్త కొత్త పేర్లతో ఈ మధ్య సినిమాలు సందడి చేస్తున్నాయి. అగ్ర కథానాయకుల చిత్రాలనగానే ఈ పేర్లు కచ్చితంగా ప్రచారంలోకి వస్తుంటాయి. పెద్ద కథలు, భారీ హంగుల కారణంగా ఆయా కథల్ని, కథా ప్రపంచాల్ని ఒక భాగంతో సరిపెట్టకుండా... తదుపరి కూడా కొనసాగించేందుకు ప్రయత్నిస్తుంటారు దర్శకనిర్మాతలు. అది మార్కెట్ వ్యూహంలో ఓ భాగం కూడా! ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' కథ కూడా పలు భాగాలుగా కొనసాగనుందని సమాచారం. చాలావరకు సినిమాలు ఒక భాగం ప్రేక్షకుల ముందుకొచ్చాకే, మరో భాగం పనులు మొదలవుతుంటాయి. అయితే 'డ్రాగన్' మాత్రం ఏకకాలంలోనే రెండు భాగాల చిత్రీకరణని పూర్తి చేసుకొంటోందని సమాచారం.తొలి భాగం విడుదలైన కొన్ని రోజుల్లోపే, మరో భాగాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే వ్యూహంతో చిత్రబృందం పనిచేస్తున్నట్టు సమాచారం. అందుకే కథానాయకుడు ఎన్టీఆర్ గాయం కారణంగా కొన్ని రోజులుగా సెట్‌కి దూరంగా ఉంటున్నప్పటికీ, 'డ్రాగన్' చిత్రీకరణ మాత్రం కొనసాగుతోంది. ఎన్టీఆర్ లేని సన్నివేశాల్ని ఇతర తారాగణంపై తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ లూగర్ పాత్రలో సందడి చేయనున్న విషయం తెలిసిందే. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్నారు. అనిల్ కపూర్ ముఖ్యభూమిక పోషిస్తున్నారు.బాలీవుడ్ తారలు అలియాభట్, షాహిద్ కపూర్ కూడా ఇందులో కీలక పాత్రల్ని పోషించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా దృష్టిలో అందమంటే అదే.. బాడీ షేమింగ్‌పై స్పందించిన కత్రినా

నటి కత్రినా కైఫ్ శరీరాకృతిపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో అనవసరపు చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆమెపై వచ్చిన ట్రోల్స్‌ను ఖండిస్తూ పలువురు సినీ ప్రముఖులు నటికి మద్దతుగా నిలిచారు. తాజాగా ఈ అంశంపై కత్రినా పరోక్షంగా స్పందించారు. తన దృష్టిలో అందం అంటే ఆరోగ్యంగా ఉండడమేనని అన్నారు.ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్రారంభంలో కఠినమైన అందాల కొలతలకు ప్రాధాన్యం ఇచ్చేదాన్నని.. అయితే సమయంతో పాటు అందంపై తన దృక్పథం పూర్తిగా మారిపోయిందని కత్రినా తెలిపారు. "నేను పరిశ్రమకు వచ్చిన తొలినాళ్లలో అందం అంటే.. ఇలానే ఉండాలి అని కొన్ని నియమాలు పెట్టుకున్నాను. కానీ, ఇప్పుడు నా దృష్టిలో అందంగా ఉండటం అంటే.. మనకి మనం ఉన్నతంగా కనిపించడమే. మన శరీరాన్ని ఆరోగ్యంగా కాపాడుకుంటూ.. మనసును ప్రశాంతంగా ఉంచడమే అసలైన సౌందర్యం. పైకి కనిపించేది అందం కాదు.. మనం ఎంత ఆత్మవిశ్వాసంతో ఉన్నామనేది ముఖ్యం" అని కత్రినా అన్నారు.ప్రసవానంతరం బరువు పెరిగారంటూ కత్రినా కైఫ్‌పై



వచ్చిన ట్రోల్స్‌ను సెలబ్రిటీలు ఖండిస్తున్నారు. తాజాగా నటి ఖుష్బూ కూడా దీనిపై పోస్ట్ పెట్టారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత శరీరంలో అనేక హార్మోన్ల మార్పులు రావడం సహజమని, దానిని అర్థం చేసుకోకుండా హేళన చేయడం సరికాదని హితవు పలికారు. గతంలో తాను కూడా ఇలాంటి బాడీ షేమింగ్ విమర్శలను ఎన్నోసార్లు ఎదుర్కొన్నానని తెలిపారు. మహిళలు తమను తాము ప్రేమించుకోవడం ముఖ్యమన్నారు. అదే విమర్శకులకు మనమిచ్చే గట్టి సమాధానమని చెప్పారు.



# 'టైగర్ 3' దర్శకుడితో సారా?

బాలనటిగా కెరీర్ ఆరంభించి.. ప్రస్తుతం అగ్రతారల అవకాశాల్ని అందుకుంటూ కెరీర్‌లో మంచి జోష్ మీదుంది బాలీవుడ్ యువకథానాయిక సారా అర్జున్. ఈ మధ్యే 'ధురంధర్' చిత్రాల్లో తనదైన నటనతో ఆకట్టుకొని బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ తార.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. 'టైగర్ 3' ఫేమ్ మనీశ్ శర్మతో ఓ చిత్రం కోసం సారా చేతులు కలిపినట్లు సమాచారం. "పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దీన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నారు దర్శకుడు. ఇందులో సారా సరసన 'సప్నే వర్సెస్ ఎవ్రీవన్' చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న అంబ్రీశ్ వర్మ కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం నాయికతో చర్చలు చేస్తోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి" అని బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.



# 'చిరు లీక్స్'.. 'కాకా'లో తన పాత్ర పేరు చెప్పేసిన చిరంజీవి

చిరంజీవి కథానాయకుడిగా బాబీ దర్శకత్వరంలో రూపొందుతున్న చిత్రం 'కాకా'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల చిరు పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌తో పాటు, గ్లింప్స్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తన సినిమాలకు సంబంధించి చిరంజీవి ముందే లీక్స్ ఇస్తుంటారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'కాకా'లో తన పేరు వెల్లడించారు. ఇందులో ఆయన 'కదిరి కాళిదాస్'గా నటిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇది సామాజిక

# ఆసియా క్రీడల బరిలో మాధవన్ కుమారుడు.. పోస్ట్ పంచుకున్న నటుడు

ప్రముఖ నటుడు ఆర్.మాధవన్ కుమారుడు వేదాంత్ మాధవన్ స్విమ్మింగ్ పోటీల్లో రికార్డులు సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన '20వ ఏషియన్ గేమ్స్-2026' కోసం సాధన చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్‌లో రేసు కోసం సిద్ధంగా ఉన్న కొడుకు ఫొటోను మాధవన్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. వేదాంత్ ఫ్రీస్టైల్ స్విమ్మర్‌గా అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే ఎన్నో పతకాలు సాధించారు. మలేషియన్ ఓపెన్‌లో ఐదు స్వర్ణాలు, డానిష్ ఓపెన్‌లో ఒక స్వర్ణం, ఒక రజతం గెలుపొందారు. లాత్వియన్, థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీల్లో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. కామన్వెల్త్ యూత్ గేమ్స్‌లో ఐదో స్థానంలో నిలిచారు. భారత్ తరపున స్విమ్మింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న యువ క్రీడాకారుల్లో వేదాంత్ ఒకరని ఒలింపిక్స్ అధికారిక వెబ్‌సైట్ కొనియాడింది.ఒక స్టార్ హీరో కొడుకుగా కాకుండా, స్విమ్మర్‌గా తనకంటూ ఓ సొంత గుర్తింపు తెచ్చుకోవాలన్నదే తన లక్ష్యమని వేదాంత్ గతంలో చెప్పారు. తోటి క్రీడాకారులు తనను తనలాగే చూసి గౌరవించే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు, కొడుకు విజయాల పట్ల మాధవన్ ఎంతో గర్వంగా ఉన్నారు. తన సినిమా కెరీర్ కంటే, కొడుకు ఎంచుకున్న క్రీడా రంగమే తనకు అత్యంత ముఖ్యమైనదని ఆయన పలుమార్లు చెప్పారు.



# 'ది ప్యారడైజ్'లో డూప్ షాట్స్ లేవు.. 36 గంటల పాటు ఏకధాటిగా షూటింగ్: నాని

తనకు ఏ స్టార్‌డమ్ ట్యాగ్‌లు, బాక్సాఫీస్ రికార్డులతో పనిలేదని తెలుగు ప్రేక్షకులు గర్వంగా చూపించుకునేలా తిరుగులేని చిత్రాలు తన నట జాబితాలో ఉండాలని అంటున్నారు నాని. ఆయన కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కుల్‌కర్ణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎస్.ఎల్.వి.సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నాని ముచ్చటించారు."ఈ కథలో ఏదో ప్రత్యేకంగా కనిపించాలని



జడలు వేసుకోలేదు. కథలో నుంచి పుట్టిన క్యారెక్టర్ ఇది! 'జడల్' సొసైటీలో సాధారణ వ్యక్తిలాంటివాడు కాదు. వాడికి చిన్నప్పటి నుంచే ఓ పిచ్చి ఉంటుంది. అదేంటో మీరు తెరపై చూడాలి""సెట్స్‌లో మాకెప్పుడూ నెంబర్లు, కలెక్షన్ల ఒత్తిడి లేదు. ఒక సన్నివేశం షూటింగ్ అయిపోయాక శ్రీకాంత్ వచ్చి 'అన్నా.. థియేటర్ ఊగిపోద్ది అంతే' అనేవాడు. మాస్ ఆడియన్స్ నాడి తెలిసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. 'ప్యారడైజ్' అతని విజన్"

"ఇందులో మేమంతా సవారీలు అనే తెగకు సంబంధించిన వాళ్లుగా కనిపిస్తాం. వాళ్లకు ఎలాంటి గుర్తింపూ ఉండదు.. వాళ్లు ఎవరిని చంపినా కేసు ఉండదు. వాళ్లను చంపినా ఎవరూ పట్టించుకోరు! అసలు ఉనికి లేని ఒక జాతి తమ ఉనికి కోసం చేసే తిరుగుబాటు ఈ కథ, 80వ దశకం నేపథ్యంగా మునుపెన్నడూ చూడని ఒక కొత్త ప్రపంచాన్ని దర్శకుడు శ్రీకాంత్ అతడి టీమ్ సృష్టించింది"

"ఇందులో మోహన్ బాబు గారు సికంజా మాలిక్ అనే పాత్ర పోషిస్తున్నారు. తెరపై చాలా క్రూరంగా ఉంటుంది. కథ వినగానే ఆయన ఎంతో ఉత్సాహం చూపించారు. 'ఇది నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఫిల్మ్ అవుతుంది' అని అన్నారు. బిగ్ స్క్రీన్‌పై కలెక్షన్ కింగ్ వర్సెస్ నేచురల్ స్టార్ పోరాటం చూస్తారు"

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775